క్లుప్తంగా

మోదీతోనే దేశాభివృద్ధి

యాలాల: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. గురువారం మండల పరిధి దేవనూరు బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు బీజేపీ మండల అధ్యక్షుడు జంగం యాదగిరి ఆధ్వర్యంలో కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజలు మోదీ పాలన కోరుకుంటున్నారని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ చెవేళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలిపించి, ప్రధానికి నియోజకవర్గాన్ని కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇందులో మండల ప్రధాన కార్యదర్శులు అరుణ్‌కుమార్, కాశీనాథ్, మధుగౌడ్, నాయకులు శంకర్‌రెడ్డి, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

క్రికెట్ క్లబ్‌కు ఆర్థిక సహాయం

కుల్కచర్ల: కుల్కచర్ల గ్రామానికి చెందిన శివాజీ క్రికెట్ క్లబ్‌కు కేఎస్‌ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం శరత్‌ను క్లబ్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడల అభ్యున్నతికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. యువత చదువుతో పాటు ఆటల్లో రాణించాలని సూచించారు. ఇందులో క్లబ్ సభ్యులు గాదె మైపాల్, వెంకటేశ్, నరేష్ కుమార్, రమేష్, తిరుపతి, రమేష్, కృష్ణ, శ్రీను, అరవింద్, శివ, కేశవులు, సునిల్, ఉపేంద్ర, సురేష్ పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

కుల్కచర్ల: నిస్వార్థమైన కార్యకర్తలు పార్టీకి బలమని బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి హన్మంతు అన్నారు. గురువారం మండల పరిధి చెల్లాపూర్‌లో బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోదీని మరోసారి ప్రధానిగా చేసి, దేశ అభ్యున్నతికి బాటలువేయాలని సూచించారు. ఇందులో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుడాల వెంకటయ్య, నాయకులు బోయిని బీమయ్య, కొండ ఆంజనేయులు, సత్తయ్య, ఆంజనేయులు, బాబు, రామకృష్ణ, రామాంజనేయులు, అంజమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య, వెంకట్రాములు పాల్గొన్నారు.

'బీజేపీ ప్రజలకు చేసిందేమీ లేదు'

పరిగి: పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని భారత్ జోడో అభియాన్ అసెంబ్లీ కన్వీనర్ బ్యాగరి నర్సింహులు విమర్శించారు. గురువారం పట్టణ కేంద్రంలో జోడో అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రజా సంఘాలతో మాట్లాడారు. మోదీ పాలనతో దళితులు, ఆదివాసులకు తీవ్ర అన్యా యం జరిగిందని ఆరోపించారు. ఆ పార్టీని గద్దె దించేందుకు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కావున ప్రతి సంఘం ఇండియా కూటమితో కలిసి పనిచేస్తేనే అది సాధ్యమవుతుందని చెప్పారు. మూడో సారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతుందని అనుమానం వ్యక్తంచేశారు. కూటమికి మద్దతు ఇచ్చి.. బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇందులో సీపీఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి మల్లేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయండి

షాద్‌నగర్: శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలో నిర్వహించే శ్రీరామ శోభాయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య ఆవిష్కరించారు. శోభాయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో మామిడి శ్యాం సుందర్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, రఘు, చెట్ల వెంకటేశ్, సూర్యప్రకాశ్, బాల్‌రాజ్‌గౌడ్, అందె మోహన్, రాజేందర్‌రెడ్డి, రమేశ్, శివప్రసాద్, రాఘవేందర్, శ్రావణ్, హరిభూషణ్, సాయి, అంజి, శ్రీహరి, రాజు, అక్షయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్: బీజేపీతోనే దేశం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు హరిభూషణ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. మోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులుగా నర్సింలు, శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా విజయ్, రంగన్న, మధు, రాము, రాజు, లీగల్ సెల్ సభ్యులుగా శ్యాం సుందర్, కాసోజు శివకుమార్, ఓబీసీ మోర్చా సభ్యుడిగా మెడిగ శ్రీనివాసులు, కార్యదర్శిగా అక్షయ్ తివారీని ఎన్నుకున్నారు.


అనంతగిరి: వికారాబాద్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్


తాండూరులో.. ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి


పరిగిలో.. ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి


తాండూరులో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

కుల మతాలకు అతీతం రంజాన్


తాండూరు: ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఈద్-ఉల్-ఫితర్ పర్వదినం జిల్లాలో ఘనంగా జరిగింది. రంజాన్‌ను పురస్కరించుకుని నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు.. బుధవారం సాయంత్రం నెలవంక దర్శనం అనంతరం దీక్షలను విరమించారు. గురువారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు చేరకున్నారు. అక్కడ 9 గంటల లోపు ఇమామ్‌లు రంజాన్ ప్రత్యేకత(ఖుద్బా)ను చదివి వినిపించారు. తదనంతరం మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా అందరినీ ఒక్కచోటకు చేర్చేది రంజాన్ పండుగేనని తెలిపారు. - సాక్షి, నెట్‌వర్క్


యాలాలలో.. రంజాన్ ఖుద్బా చదివి వినిపిస్తున్న ఇమామ్


యాలాల: ముద్దాయిపేటలో చిన్నారుల సందడి


కొడంగల్.. మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి


దోమ: బొంపల్లిలో..


పెద్దేముల్: మంబాపూర్‌లో..


కుల్కచర్ల: ముజాహిద్‌పూర్‌లో..


బట్వారం: కోట్‌పల్లి ఈద్గాలో..


ధారూరులో..


యాలాలలో..


తాండూరు: ఈద్గా ప్రాంగణంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు


బషీరాబాద్‌లో.. పీసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్


మోమిన్‌పేట: ఇద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


కొడంగల్.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

సామాజిక దార్శనికుడు పూలే

బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావ్‌పూలే అని, ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని పలువురు వక్తలు అన్నారు. గురువారం పూలే జయంతిని పురస్కరించుకుని సకల జనులు ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అందరికీ విద్య అందించాలని, చదువుతోనే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని గుర్తించిన మహానుభావుడు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా మహిళల విద్యకోసం అహర్నిశలు పాటుపడ్డారని పేర్కొన్నారు. - సాక్షి, నెట్‌వర్క్


అనంతగిరి: క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్ తదితరులు


అనంతగిరి: కలెక్టరేట్‌లో.. కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు


అనంతగిరి: ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కోటిరెడ్డి తదితరులు


పరిగిలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


పరిగిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ తదితరులు


యాలాల: పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు


తాండూరు: ఎన్‌ఎస్‌పీ ట్రస్ట్ భవనంలో.. బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్ తదితరులు


తాండూరులో విద్యార్థి సంఘాల నాయకులు


దోమలో అంబేడ్కర్ యూత్ అసోసియేషన్..


బంట్వారం: కోట్‌పల్లిలో..


అనంతగిరి: వికారాబాద్‌లో..


కుల్కచర్ల: చౌడాపూర్‌లో..


పూడూరులో..

కరెంట్ కష్టాలకు చెక్!

ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్తింగ్ ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

పెద్దేముల్: 'కరెంటు కష్టాలు మొదలు'అనే శీర్షికతో గురువారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. మంబాపూర్‌లో విద్యుత్ సమస్యల గురించి స్థానికులను అడగగా.. పది రోజులకు పైగా విద్యుత్ సరఫరా లేక, సాగునీరు అందక పంటలు దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. దీంతో వ్యవసాయ పొలాలకు సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద ట్రాన్స్‌కో సిబ్బంది ఎర్తింగ్ ఏర్పాటు చేశారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి మాట్లాడారు. ఎర్తింగ్ లోపం, కరెంట్ సరఫరా అంతరాయం వలన జరిగిన నష్టం కాదని, బోరు బావుల్లో నీరు తగ్గడంతోనే పంట నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. డిమాండ్ మేరకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని, వెంటనే సమస్య పరిష్కరిస్తామని తాండూరు ఏడీ ఆదినారాయణ రైతులకు సూచించారు.

ప్రశంసా పత్రం అందజేత

అనంతగిరి: దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియన్ నేషన్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో వికారాబాద్‌కు చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని భవికను కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని గెలుపొందిన ల్యాప్‌టాప్, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో ఏజీఎం పల్లె వెంకట్, అకాడమిక్ కోఆర్డినేటర్ వీరయ్య స్వామి, ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు, వైస్ ప్రిన్సిపాల్ సునీ ల్, రామకృష్ణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్

ముఖ్యమంత్రికి ఓటమి భయం

- రెండు రోజుల్లోనే మాటమార్చిన సీఎం రేవంత్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం కొడంగల్‌కు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు రేవంత్‌రెడ్డికి సవాలుగా మారాయని తెలిపారు. అందుకే రేవంత్ మాటల్లో తేడా వచ్చిందని చెప్పారు. ఈ నెల 6న తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలు కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని ప్రకటించిన సీఎం.. రెండు రోజులు గడవకముందే 8వ తేదిన 'తనను ఓడగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని' బహిరంగంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

మూడు చోట్ల ఓటమి ఖాయం

రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో గెలుస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. మాట ఎందుకు మార్చారని పట్నం ప్రశ్నించారు. మల్కాజిగిరి, చేవెళ్ల, మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. కొడంగల్ నుంచి ఎన్నికై ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్.. దానిని సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చేయాలని సూచించారు. ఫార్మా కంపెనీలు, సిమెంట్ ప్యాక్టరీలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న కొడంగల్ .. ఆయా పరిశ్రమలతో కాలుష్యం బారిన పడుతుందని, తద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమలు తీసుకురావాలని కోరారు. దీని వలన ఇక్కడి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. రసాయన సంబంధిత పరిశ్రమలు తెచ్చే ప్రయత్నాలు విరమించుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో రెండో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌రావ్ యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరి, బాకారం అరుణ్‌కుమార్, శేరి నారాయణరెడ్డి, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి